## అన్ని వర్గాల సంక్షేమానికి కృషి: ఎమ్మెల్యే

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసిన కాప్రా వీరశైవ సమాజ సంక్షేమ సంఘం ప్రతినిధులు

**చర్లపల్లి, జూలై 7:** అన్ని వర్గాల సంక్షేమానికి తన వంతు కృషి చేయనున్నట్లు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని ఏఎస్‌రావునగర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాప్రా వీర శైవ సమాజ సంక్షేమ సంఘం నూతన కమిటీ సభ్యులు ఆదివారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గపరిధిలోని వీరశైవ సమాజ సంక్షేమానికి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. వీరశైవ సమాజ సమస్యలను పరిష్కరించడంతో పాటు సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం కాప్రా వీర శైవ సమాజ సంక్షేమ సంఘం నూతన కమిటి సభ్యులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాప్రా వీరశైవ సమాజ సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ప్యాట జ్ఞానేశ్వర్, గంగా ఈశ్వరయ్య, గౌరవ అధ్యక్షుడు యావ్వపురం విశ్వనాథం, కమిటి సభ్యులు కత్తి శివానంద్, శ్రీశైలం, శివ, సిద్దేశ్వర్, శంభులింగం, శివకుమార్, ప్రవీణ్, జగదీష్, రాజేశ్, యావపురం రవి, నాగరాజుగౌడ్, అమర్‌నాథ్, రుద్రకుమార్, రమేశ్ పాల్గొన్నారు.

## కీసరగుట్ట ఆలయ అభివృద్ధికి కృషి

ఎంపీ ఈటల రాజేందర్‌ను కలిసిన ఆలయ ఈవో సుధాకర్‌రెడ్డి, చైర్మన్ నాగలింగంశర్మ

**కీసర, జూలై 7:** కీసరగుట్ట ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. కీసరగుట్ట ఆలయ చైర్మన్ తటాకం నాగలింగంశర్మ, కీసరగుట్ట ఆలయ కార్యనిర్వాహణాధికారి కట్టా సుధాకర్‌రెడ్డి ఆదివారం ఎంపీని కలిసి పుష్పగుచ్ఛం అందించి స్వామివారిని ప్రసాదాన్ని అందజేశారు. కీసరగుట్ట అభివృద్ధి గురించి ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు.

## సమస్యలు పరిష్కరించాలని కార్పొరేటర్‌కు వినతి

కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డికి వినతి పత్రం ఇస్తున్న కాలనీవాసులు

**మల్లాపూర్, జూలై 7:** మల్లాపూర్ డివిజన్ భవానీనగర్ కాలనీలో కమాన్ నుంచి యువకులు అతి వేగంగా వాహనాలను నడుపుతుండటంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని రహదారిపై అవసరమున్న చోట స్పీడు బ్రేకులు వేయించి ప్రమాదాలను అరికట్టాలని కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డిని వినతి పత్రం ఇచ్చారు. కాలనీ రోడ్ నెంబర్ 17లో తాగునీటి పైపులైను వేసేలా చర్యలు చేపట్టాలన్నారు. కాలనీలో ఆదివారం జరిగే సంతను వేరో చోటుకి మార్చాలని కోరారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తానని కార్పొరేటర్ కాలనీ సభ్యులకు హామీనిచ్చారు.

## ఘనంగా దుర్గమ్మ బోనాలు

దుర్గమ్మ ఆలయం వద్ద పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్న నిర్వాహకులు

**మేడ్చల్, జూలై 7 :** మేడ్చల్ పట్టణంలోని కుమ్మరి బస్తీలో కొలువైన దుర్గమ్మ తల్లి బోనాలు ఆదివారం ఘనంగా జరిగాయి. బస్తీకి చెందిన మహిళలు ఊరేగింపుగా బోనాలను తీసుకువచ్చి, అమ్మవారికి సమర్పించారు. బోనాల ఊరేంగిపు పోతురాజుల నృత్యాలు, డప్పు చప్పుళ్లు మధ్య ఘనంగా జరిగింది. బోనాల పండుగ సందర్భంగా మేడ్చల్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మర్రి దీపికా నర్సింహా రెడ్డి అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. ఆమెకు నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికి, తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## మినీ శిల్పారామంలో అలరించిన భరతనాట్యం

చిన్నారుల భరతనాట్యం ప్రదర్శన

**రామంతాపూర్,జూలై 7:** ఉప్పల్ మినీ శిల్పారామంలోవారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదిఆవరం నిర్మల నృత్యకేతన్ గురువు విజయ లక్ష్మి శిష్యబృందం చిన్నారుల భరతనాట్యం ఆహూతులను ఎంతోఅలరించింది.వినాయక స్తోత్రం,అన్నమాచార్య కృతి,రామదాసుకృతి,సరస్వతీ కీర్తన, తరంగం,పురందరదాసు తదితర కీర్తలను అలరించాయి. ఈ కారక్రమంలో హిమశ్రీ,కావ్య,రోషిత,తన్మయి,తన్వీత,కీర్తియుక,శ్రీనిధి,సంజన,చారిత్రక సాయి,మానస,మనస్వి,సాయిభవానీ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన కార్పొరేటర్లు

రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఆదివారం చర్లపల్లి, కాప్రా డివిజన్ల కార్పొరేటర్లు శ్రీదేవి, స్వర్ణ రాజు కలిశారు. ఈ సందర్భంగా పలు విషయాలపై చర్చించారు.
**–చర్లపల్లి, జూలై 7**

# దోమల నివారణ అందరి బాధ్యత

నాచారంలో దోమల నివారణపై అవగాహన కల్పిస్తున్న అధికారులు చిత్రంలో జోనల్ కమిషనర్ హేమంత్‌కేశవపాటిల్

**రామంతాపూర్,జూలై 7:** దోమల నివారణకు అందరు బాధ్యత తీసుకోవాలని ఎల్బీ నగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ పాటిల్ పేర్కొన్నారు. ఆదివారం నాచారం, ఉప్పల్ ప్రాంతాల్లో స్థానిక కార్పొరేటర్లు రజితా పరమేశ్వర్‌రెడ్డి, శాంతి సాయిజెన్ శేఖర్లతో కలిసి వారు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఆదివారం 10గంటల10 నిమిషాలకు ప్రతి ఒక్కరూ చుట్టుపక్కల ప్రాంతాల్లో నిలువ ఉన్న పూల కుండీలను,కొబ్బరి బొండాలను,పాడై పోయిన పాతసామాన్లను తొలగించాలన్నారు.నిలువ ఉన్న నీటిని ఎప్పటి కప్పుడు తొలగించాలన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలను కోరారు. కార్పొరేటర్ శాంతి మాట్లాడుతూ రాఘవేంద్రనగర్‌లో వర్షాలు పడినప్పుడు నీరు నిలుస్తున్న సమస్యను జోనల్ కమిషనర్ దృష్టికి తెచ్చారు. 7 నెలల నుంచి ఎలాంటి అభివృద్ధి పనులు జరగడం లేదని నిధులు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలోకాప్రా డిప్యూటీ కమిషనర్ ముకుందరెడ్డి,ఏఈలింగారావు,నాయకులు ముత్యంరెడ్డి,విట్టల్‌యాదవ్,భూపాల్ రెడ్డి,సంజన్న, బుచ్చన్నగౌడ్,చంద్రశేఖర్,, శ్రీధర్,యాదగిరి,ఉప్పల్ డీసీ ఆంజనేయులు,ఎంటమాలజీ అధికారి రజని,నరేశ్ రెడ్డి,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో ఆదర్శం పీర్జాదిగూడ

పీర్జాదిగూడ సాయినగర్‌లో కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి

**పీర్జాదిగూడ, జూలై 7:** బీఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో తెలంగాణ రాష్ట్రం దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. ఆదివారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ శ్రీసాయినగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను స్థానిక మేయర్ జక్క వెంకట్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధిలో పీర్జాదిగూడ ఇతర మున్సిపాలిటీలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో 24 గంటలు కరెంట్, ప్లై ఓవర్లు, ఐటీఫార్మా, అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. కార్యక్రమంలో కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రవీందర్, కార్పొరేటర్లు మహేశ్, బచ్చరాజు, యుగేంధర్‌రెడ్డి, అనంతరెడ్డి, హరిశంకర్‌రెడ్డి, కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా బంద్

**ఘట్‌కేసర్,జూలై7:** పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడ పరిసర ప్రాంతాల్లో ఈనెల 8న విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు నారపల్లి ఏఈ వి.ప్రదీప్ కుమార్ తెలిపారు. వరంగల్ రోడ్డులోని సీపీఆర్ఐ గేటు నుంచి అన్నోజిగూడ వరకు రోడ్డు విస్తరణ పనుల కారణంగా 11కేవీ నారపల్లి ఇండస్ట్రీయల్ ఫీడర్ పరిధిలోని ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు వెంకటాద్రి టౌన్‌షిప్,చౌదరిగూడ,విజయపూరి కాలనీ,శివాజీ కాలనీ, ఓయూ కాలనీ,నారపల్లి,బాబానగర్,గణేష్ నగర్,దివ్యా నగర్,మహాలక్ష్మపురం,జోడిమెట్ల,విజయపురి కలనీ,స్వర్ణగిరి కాలనీ, బాపూజీనగర్,కొర్రెమల,చౌదరిగూడ,వెంకటాపురం,మక్త,తెనుగుగూడెం గ్రామాలలో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ ప్రకటించారు.

## యువతి అదృశ్యం

శిల్ప (ఫైల్)

**నేరేడ్‌మెట్, జూలై 7:** యువతి అదృశ్యమైన సంఘటన నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. నేరేడ్‌మెట్ పోలీసుల కథనం ప్రకారం.. డిఫెన్స్‌కాలనీలో నివా సం ఉంటున్న రాజారపు శిల్ప (21) టైలరింగ్ చేస్తుంది. ఈనెల 6న నేరేడ్‌మెట్ చౌరస్తాలోని ట్రావెల్స్‌లో ఉద్యోగం అడుగుతానని కుటుంబ సభ్యులకు చెప్పి వెళ్లింది. ఈరోజు వరకు తిరిగి ఇంటికిరాలేదు. ఫోన్ చేస్తే స్విచ్ఛాఫ్ వస్తుంది. కుటుంబ సభ్యులు వెతికినా ఆచూకీ లభించలేదు. ఆదివారం కుటుంబ సబ్యులు నేరేడ్‌మెట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కీసరగుట్టలో నేడు మహాన్యాస రుద్రాభిషేకం

**కీసర:** కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామికి సోమవారం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాన్నినిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ నాగలింగంశర్మ తెలిపారు.

## పెండింగ్ పనులు పూర్తి చేయాలి

**కుత్బుల్లాపూర్, జూలై 7:** పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాలని కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వచౌహాన్ సూచించారు. ఆదివారం సుచిత్ర చౌరస్తా నుండి అల్వాల్‌కు వెళ్లేదారిలో లయోలా అకాడమీ వద్ద వర్షం నీరు నిలిచిపోయే ప్రాంతంతో పాటు జీడిమెట్ల డివిజన్ వెన్నెలగడ్డ చెరువు సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న ఎస్‌టీపీని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీడిమెట్ల డివిజన్‌లో పూర్తికావచ్చిన ఎస్‌టీపీని సీఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 28న ప్రారంభించేందుకు ఆస్కారం ఉందని, ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించారు. చెరువు చుట్టూ సందర్శించి నిలిచిపోయిన నీరు, ఇతర సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కిందిస్థాయి అధికారులకు సూచించారు.

## వర్గీకరణకు కేంద్రం కట్టుబడి ఉండాలి

**కుత్బుల్లాపూర్, జూలై 7 :** మాదిగల వర్గీకరణపై ఎన్నికల ముందు ప్రధాని మోదీ ఇచ్చిన మాటకు కట్టుబడి వర్గీకరణ బిల్లును రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టి అమలు చేయాలని మాదిగ జర్నలిస్టు ఫోరం జాతీయ నాయకులు ముక్కెర్ల లాలయ్య, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల బాబు డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి 30 ఏండ్లు కావడంతో కుత్బుల్లాపూర్‌లో ఎమ్మార్పీఎస్, దాని అనుబంధ సంఘాల ప్రతినిధులు ఆయా డివిజన్లు, ప్రధాన చౌరస్తాలో సంఘం జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిజాంపేట్‌లోని సాయినగర్‌లో జరిగిన జెండావిష్కరణ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ దండోరా జిల్లాఅధ్యక్ష, ఉపాధ్యక్షులు మల్లికార్జున్, శ్రీను, బీఆర్ఎస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శివా రెడ్డి,ఎమ్మార్పీఎస్ నాయకులు ఉన్నారు.

**IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT BANSWADA DIST. KAMAREDDY**
**O.S.No. 34 of 2026**
**BETWEEN:**
Maddikunta Anwesh Kumar and others
...Petitioner/Plaintiff
V/S
Maddikunta Laxman and others
**Notice through Publication**
**To,**
**1. Maddikunta Sandhya W/o. Late Maddikunta Santhosh**
**2. Maddikunta Ayushmanbhav S/o. Late Maddikunta Santhosh,**
**3. Maddikunta Aradhya S/o. Late Maddikunta Santhosh,**
**All R/o B214 Gulmohar Garden, Surya nagar Colony, Mallapur Hyd.**
Whereas the above named plaintiff/ Petitioner has filed suit against you and the Hon'ble Court issued Summons/ Notice to you, but in spite sending notice Through court and Register Post you have fail to appear before the Hon'ble Court.
You are hereby summoned to appear before the court of Junior civil Judge Banswada on **8th day of July 2024 at 10.30 A.M.** in person or by pleader duly instructed and able to answer all material questions relating to the suit otherwise you will be said exparty and the court will proceed the matter in your absence
Given under my hand and the seal on this the 25th day of june 2024
**// By Order of the court //**
**Junior Civil Judge, Banswada**
**Sd/- M.A. AZEEM ARSHAD, B.Com,LLB**
H.No.2-2-39/5/B, Beside Eidgha, Near Junior Civil Judge Court, Main Road, Banswada 503187
Cell: 99125 71956, 83284 09488

# ఇస్కాన్ సేవలు గొప్పవి

- విదేశాల్లో దేశ ఔన్నత్యాన్ని చాటిన ప్రభుపాద
- జగన్నాథుడి రథయాత్రలో పాల్గొనడం అదృష్టం
- రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్,ఎంపీ ఈటల
- భక్తిశ్రద్ధలతో జగన్నాథ రథయాత్ర

భక్తుల దర్శనమిచ్చిన జగన్నాథుడు, సుభద్ర, బలబద్రుడు

మేడ్చల్‌లో నిర్వహించిన రథయాత్రలో పాల్గొన్న భక్తులు

**మేడ్చల్, జూలై 7:** దేశ, విదేశాల్లో ఇస్కాన్ అందిస్తున్న సేవలు ఎంతో గొప్పవని, ప్రజలను సన్మార్గంలో నడిపించడాని కృషి చేస్తుందని రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ అన్నారు. మేడ్చల్‌లో ఆదివారం ఇస్కాన్ మేడ్చల్ శాఖ అధ్యక్షుడు యుధిష్టర్ గోవింద దాస్ ఆధ్వర్యంలో ఘనంగా జగన్నాథుడి రథయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా శివసాయి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గవర్నర్‌తో పాటు ఎంపీ ఈటల రాజేందర్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇస్కాన్ సభ్యులు,ప్రజలనుద్దేశించి గవర్నర్ మాట్లాడుతూ ప్రభుపాద ఇస్కాన్ ద్వారా దేశ ఔన్నత్యాన్ని ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పారన్నారు. అమెరికాతో పాటు దాదాపు 140దేశాలకు ఇస్కాన్‌ను విస్తరించిన మహనీయుడని కొనియాడారు. ఇస్కాన్ కోట్లాది మందికి సరియైన మార్గదర్శకత్వాన్ని అందజేస్తుందని తెలిపారు. భగవద్గీత తరగతులు నిర్వహించడంతో పాటు యువతకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, పేదలకు అన్నదానం, గో సేవ తదితర ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తూ సమాజానికి మేలు చేస్తుందని తెలిపారు. భారతదేశం ధర్మభూమి, ఈ భూమి అన్ని మతాలు, వర్గాలను గౌరవించే గొప్ప సంస్కృతిని నేర్పిస్తుందని చెప్పారు. విదేశీ సంస్కృతి ఎలా బతకాలని మాత్రమే నేర్పిస్తుందని, దేశ సంస్కృతి ఎలా జీవించాలి అన్ని నేర్పిస్తుందని అన్నారు. శ్రీకృష్ణుడు, రాముడు చూపించిన ధర్మాన్ని ఇస్కాన్ ముందుకు తీసుకెళ్తుందన్నారు. మేడ్చల్‌లోని డబిల్‌పూర్‌లో ఇస్కాన్ ఆలయాన్ని నిర్మించడం, ఈ ప్రాంతంలో ఇస్కాన్ ప్రచారానికి ప్రభుపాద రావడం ప్రజల అదృష్టమని అన్నారు. భూమిపై మనిషి ఎలా జీవించాలని అని తెలియచెప్పే భగవద్గీతను ఇంగ్లిషుతో పాటు 9 భాషల్లోకి అనువదించారని తెలిపారు. సమాజాన్ని సన్మార్గంలో నడిపించే ఇస్కాన్ నిర్వహించిన రథయాత్ర కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ పాశ్చాత్య సంస్కృతిలో అభివృద్ధి మాత్రమే కన్పిస్తుందన్నారు. కానీ మానసిక ప్రశాంతత దొరకడం కష్టమని, మానవ సంబంధాలు ఏ స్థితిలో ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పవసరం లేదన్నారు. సనాతన ధర్మాన్ని బోధించే దేశ సంస్కృతి గొప్పదన్నారు.దేశంలోని ప్రజలు పాశ్చాత్య సంస్కృతి వైపు మొగ్గు చూపితే, విదేశీయుల్లో దేశం ధర్మాన్ని ఆచరించేందుకు ముందుకు వస్తున్నారని తెలిపారు. దేశ సంస్కృతి ఉమ్మడి కుటుంబాన్ని ప్రోత్సహిస్తుందని తెలిపారు. చిన్న కుటంబాల కారణంగా సమాజంలో స్వార్థం పెరిగిపోతుందని అన్నారు. సంతోషం, ప్రశాంతత కరువయ్యాయని అన్నారు. ఇస్కాన్ అందిస్తున్న ఆధ్యాత్మికతో మనిషి సన్మార్గంలో నడిపించడమే కాకుండా ఎనలేని ప్రశాంతతను చేకూరుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఇస్కాన్ విరాళాల సేకరణకు ప్రవేశపెట్టిన ఈ–హుండీని గవర్నర్ రాధాకృష్ణ, ఎంపీ ఈటల రాజేందర్ ప్రారంభించారు. అంతకు ముందు నిర్వహించిన రథయాత్ర కేఎల్ఆర్ ఎన్‌జేఆర్‌నగరలోని శివాజీ విగ్రహం నుంచి ప్రారంభమై కిష్టాపూర్ రోడ్డు మీదుగా జాతీయ రహదారిపై ఉన్న వివేకానంద విగ్రహం వరకు చేరుకుంది. అక్కడి నుంచి శివ సాయి ఫంక్షన్ హాల్‌లో చేరుకుంది. ఈ కార్యక్రమంలో బీజేపీ మధ్య ప్రదేశ్ ఇన్‌చార్జి మురళీధర్‌రావు, మేడ్చల్ రూరల్ అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, నాయకులు మోహన్ రెడ్డి, నారెడి నందారెడ్డి, జగన్ గౌడ్, మల్లి కార్జున్ ముదిరాజ్, రఘురాం, ఇస్కాన్ సభ్యులు లక్ష్మికాంత్, విజయ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి టౌన్‌షిప్‌లో జగన్నాథ రథయాత్రను ప్రారంభిస్తున్న ప్రముఖులు

### సంస్కృతి టౌన్‌షిప్‌లో..

**ఘట్‌కేసర్:** పోచారం మున్సిపాలిటీ సంస్కృతి టౌన్‌షిప్‌లో ఆదివారం జగన్నాథ రథయాత్ర భక్తిశ్రద్ధలతో జరిగింది. శ్రీగిరి వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజల అనంతరం సాయంత్రం రథోత్సవ ఊరేగింపు ప్రారంభమైంది. ముందుగా రథయాత్రకు టౌన్‌షిప్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.హరిప్రసాద్‌రావు, బీజేపీ నాయకురాలు మాధవీలత,పోచారం మున్సిపాలిటీ చైర్మన్ బి.కొండల్‌రెడ్డి,రథయాత్ర నిర్వహణ ప్రతినిధులు,టౌన్‌షిప్ అసోసియేషన్ ప్రతినిధులు తాడులాగి ప్రారంభించారు.రథయాత్ర టౌన్‌షిప్ పుర వీధుల్లో రాత్రి 7గంటల వరకు కొనసాగింది. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

నృత్య ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్థులు



ఇస్కాన్ ఈ–హుండీని ప్రారంభిస్తున్న గవర్నర్ రాధాకృష్ణన్, ఎంపీ ఈటల రాజేందర్

## ప్రజాప్రతినిధులకు సన్మానం

**ఘట్‌కేసర్,జూలై7:** మండల పరిధి కాచివానిసింగారం గ్రామంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులను నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్ యాదవ్ ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి, ఘట్‌కేసర్ వైస్ ఎంపీపీ జంగమ్మను,ఎంపీటీసీలు ఉన్నారు.

## ముగిసిన జాతీయ నృత్యోత్సవాలు

**కొండాపూర్, జూలై 7:** మాదాపూర్‌లోని శిల్పారామంలో కొనసాగుతున్న సృజన జాతీయ నృత్యోత్సవాలు ఆదివారం ముగిశాయి. ముగింపు వేడుకల్లో భాగంగా వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన కళాకారుల భరతనాట్య నృత్యాలు, కథాకళి, రాజస్థానీ నృత్యాలు, ఒడిస్సీ, ఛత్తీస్‌గఢ్ నృత్యాలతో ప్రత్యేకంగా ఆకట్టుకున్నారు. రెండు రోజులుగా జరుగుతున్న జాతీయ నృత్యోత్సవాలకు విశేష స్పందన లభించిందని నిర్వాహకులు అంజనాచౌదరి అన్నారు. ప్రదర్శనల అనంతరం కళాకారులను ఆమె ఘనంగా సత్కరించారు.

# ప్రతి నీటిబొట్టును ఒడిసి పట్టుకోవాలి

గుల్‌మోహర్‌పార్క్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్వోప్లాంట్‌ను స్థానిక కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డితో కలిసి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

**శేరిలింగంపల్లి, జూలై 7:**ప్రతి నీటిబొట్టును ఒడిసిపట్టి సద్వినియోగం చేసుకునే దిశగా కాలనీలు ముందుకు సాగాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. ఆదివారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గుల్‌మోహర్‌పార్క్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్వోప్లాంట్ (మంచినీటి శుద్ధికేంద్రం)ను ఆయన స్థానిక కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాట్లైన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. గుల్‌మోహర్ పార్క్ కాలనీవాసులు బోర్‌వాటర్‌ను శుద్ధి చేసి కాలనీ అవసరాలకు వాడుకునేందుకు ఆర్వోప్లాంట్‌ను ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. వినూత్నంగా ఆలోచిస్తూ అన్ని రంగాల్లో కాలనీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తూ మిగతా కాలనీలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గుల్‌మోహర్‌పార్క్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఖాసీం, టీఎస్ఎల్ సంస్థ ప్రతినిధి కాశీవిశ్వనాథం, యూబీడీ డైరెక్టర్ విక్రమ్‌చందా, మాజీ కౌన్సిలర్ రామస్వామియాదవ్, బీఆర్ఎస్ నాయకులు మంత్రిప్రగడ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### అసంపూర్తి పనులు పూర్తి చేయిస్తా

**మియాపూర్, జూలై 7 :** కాలనీ సమగ్రాభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. అసంపూర్తి పనులను యుద్ధప్రాతిపదిక పూర్తి చేయించి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చేస్తానన్నారు. గచ్చిబౌలి డివిజన్ నల్లగండ్ల హుడా కాలనీలో ఉన్న సమస్యలను పరిష్కరించి పలు అభివృద్ధి పనులను చేపట్టాలని కాలనీ వాసులు ఎమ్మెల్యే గాంధీని కోరారు. ఈ మేరకు ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. అసంపూర్తిగా ఉన్న రహదారులను పూర్తి చేయాలని, 100 ఫీట్ల రోడ్డులో సెంట్రల్ లైటింగ్, తాగునీటి వ్యవస్థను మరింత మెరుగుపరచాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. తమ ప్రభుత్వ హయాంలో కోట్లాది నిధులు వెచ్చించి పటిష్టమైన తాగునీటి వ్యవస్థను ఏర్పాటు చేసామని, రహదారులు, డ్రైనేజీలు, మెరుగైన విద్యుత్ వసతిని కల్పించామన్నారు. నియోజకవర్గ అభివృద్ధిపై ప్రభుత్వంతో రాజీలేని పోరాటం చేస్తామని నిధులు సాధించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానన్నారు. త్వరలో కాలనీ వాసులతో సమస్యలపై పర్యటించి పరిష్కారం చూపుతానని ఎమ్మెల్యే గాంధీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేత సత్యనారాయణ, కాలనీవాసులు శ్రీకాంత్, కిశోర్, రాజేశ్వర్‌రావు, రామారావు, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.